2

జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూత

జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 316 శుక్రవారం 20 డిసెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

పార్లమెంట్ ప్రాంగణంలో

జై భీమ్ నినాదాల మోత

- అమిత్ షా క్షమాపణ చెప్పాలని విపక్షాలు డిమాండ్
- మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ కోరతూ ధర్నా
- రాహుల్, ఖర్గే తో సహా విపక్షాల బైఠాయింపు
- పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు
- తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు
- తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి

I AM AMBEDKAR

న్యూఢిల్లీ,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

మిగతా 2లో.

ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై

సిట్ విచారణ

- వైఎస్ ప్రభుత్వం అప్పు తెచ్చి నిర్మించిన అద్భుత సంపదను అప్పనంగా అమ్ముకున్న గత ప్రభుత్వ పెద్దలు
- ఎన్నికల ముంగిట్లో హడావుడి నిర్ణయం
- ఓటమి తప్పదని తెలిసే టెండర్లు
- బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు సూచన మేరకే విచారణకు నిర్ణయం
- కేబినెట్‌లో చర్చించి విధివిధానాలు ఖరారు
- అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటన
- తొలుత టెండర్లు రద్దు చేయండి : హరీశ్‌రావు సవాల్

హైదరాబాద్,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు

మిగతా 2లో.

తప్పు చేయలేదు..భయపడేది లేదు

- ఏమైనా చేసుకోండి
- దమ్ముంటే అసెంబ్లీలోచర్చకు పెట్టండి
- అబద్ధాలు చెప్పిగవర్నర్‌ను ఒప్పించారేమో తెలియదు
- కరప్షనే లేనప్పుడు..యాంటీ కరప్షన్ కేసుఎలా పెట్టారు?
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఫైర్
- నేడు హైకోర్టులో కెటిఆర్ క్వాష్ పిటిషన్

2 లో

భారత రాష్ట్ర సమితి
BHARAT RASHTRA SAMITHI
भारत राष्ट्र समिति

బిఆర్ఎస్ అప్పలకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి
అప్పులపై సభను తప్పుదోవ పట్టిస్తున్నారన్న హరీష్

హైదరాబాద్,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. **మిగతాది 2లో...**

మార్చి 21 నుంచి

టెన్త్ పరీక్షలు

హైదరాబాద్,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. 2025 మార్చి 21 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఈ మేరకు బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(ఎస్ఎస్‌సి) శుక్రవారం పరీక్షల షెడ్యూల్ విడుదల చేసింది. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. సైన్స్ పరీక్షలు రెండు రోజుల పాటు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు జరుగుతాయి. మార్చి 21 ఫస్ట్ లాంగ్వేజ్, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న ఇంగ్లీష్, 26న గణితం, 28న ఫిజిక్స్, 29న బయాలజీ, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ పరీక్షలు జరుగనున్నాయి. ఏప్రిల్ 3న ఒకేషనల్ కోర్సు పేపర్ 1 భాషా పరీక్ష, 4న ఒకేషనల్ కోర్సు పేపర్ 2 భాషా పరీక్ష జరుగనుంది. మల్టీపుల్ చాయిస్ ప్రశ్నల పత్రం(ఆబ్జెక్టివ్ పేపర్) పార్ట్ బి పరీక్ష చివరి అర గంట ముందు ఇస్తారు. విద్యార్థులు ఆ 30 నిమిషాల్లోనే అందులోని పది ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉంటుంది. థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ పేపర్‌కు మాత్రం పార్ట్ బి కూడా పార్ట్ ఎ కూడా ఇస్తారు. **మిగతాది 2లో...**

ఎగా కెటిఆర్

కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్

55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు

ఎ1గా కెటిఆర్, ఎ2గా అర్వింద్ కుమార్ పేర్లు

ABB
PORSCHE

ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది.


బీఎల్ఎన్‌రెడ్డి

అర్వింద్‌కుమార్

ప్రతిపక్ష నేత ఎందుకు సభకు రావడం లేదు..

- మంత్రి కోమటిరెడ్డి

(హైదరాబాద్):అసెంబ్లీ సమావేశాలు ఇవాళ (గురువారం) ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో విపక్షాల తీరుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ అసహనం వ్యక్తం చేశారు.సభలో చర్చ జరగకుండా అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. సభలో ప్లకార్డులు ప్రదర్శించొదని స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆదేశించారు.వెల్‌లోకి రావడం,నినాదాలు చేయడం సరికాదని స్పీకర్ సూచించారు. మనం పెట్టుకున్న రూల్స్ మనమే ఉల్లంఘించడం సరికాదని స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు.హరీష్‌రావు ఏ హోదాలో అడుగుతున్నారు. మంత్రి కోమటిరెడ్డిసభలో ప్రశ్నోత్తరాల సమయం కొనసాగుతుంది. క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నోత్తరాల్లో మాట్లాడటంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం తెలిపారు.హరీష్‌రావు ఏ హోదాలో అడుగుతున్నారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అందరిలాగే ఎమ్మెల్యే అని.. ఎల్వోపీ లీడర్ సభకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. హరీష్ రావు ఎల్వోపి కాదు.డిప్యూటీ లీడర్ కూడా కాదని చెప్పారు. ఆయనకు పదే పదే మాట్లాడే అవకాశం ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. హరీశ్‌రావు ఏ హోదాలో మాట్లాడుతున్నారో చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిలదీశారు.

ఎ1గా కెటిఆర్

కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్

55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు

ఎ1గా కెటిఆర్, ఎ2గా అర్వింద్ కుమార్ పేర్లు

డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్‌ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది.

ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్స్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నె÷-లకెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్‌ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఎసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా-ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే ముమ్ముందు ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్సులో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది.

పార్లమెంట్ ప్రాంగణంలో జై భీమ్ నినాదాల మోత

(మొదటి పేజి తరువాయి)

ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేద్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

తప్పు చేయలేదు..భయపడేది లేదు

హైదరాబాద్,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): : తెలంగాణను ఎలక్ట్రిక్ వాహనాలకు హబ్‌గా మార్చాలనే లక్ష్యంతోనే హైదరాబాద్‌లో ఫార్ములా -ఈ కార్ రేస్ నిర్వహించామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి.రామారావు తెలిపారు. ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ తీసుకురావాలని, భవిష్యత్ అంతా ఎలక్ట్రిక్ వాహనాలదే అవుతుందన్న ఉద్దేశంతో ఫార్ములా- ఈ కార్ రేస్ పెట్టాలని నిర్ణయించామని చెప్పారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్, రీసెర్చ్, మానుఫ్యాక్షరింగ్ హబ్ ఉద్దేశంతో తాము ఈ కార్ రేసు నిర్వహించామని తెలిపారు. తాము ఫార్ములా 1 తో సంప్రదిస్తే తొలుత రామన్నారని, ఎన్నో తంటాలు పడి వారిని ఒప్పించామని చెప్పారు. ఎఫ్ఎంఎస్‌సిఐ, ఎఫ్ఐఎ అనే రెండు సంస్థలు ఈ రేసులు నిర్వహిస్తాయని కెటిఆర్ అన్నారు. రేస్ అనేది నాలుగు సంవత్సరాలు జరుగుతుందని, ఎఫ్-1 రేస్‌పై నగరాల అభివృద్ధి ఆధారపడి ఉందని వెల్లడించారు.రేసింగ్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్స్ రాకతో మరింత పాపులారిటీ వచ్చిందని చెప్పారు. చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు 2001లో శామీర్‌పేట దగ్గర జీనోమ్ వ్యాలీ పెట్టారని, ఈరోజు అది ప్రపంచ వ్యాప్తంగా వ్యాక్సిన్ల ఉత్పత్తికి కేంద్రంగా మారిందని వ్యాఖ్యానించారు. ఫార్ములా -ఈ కార్ రేస్ వ్యవహారంలో ఎసిబి కెటిఆర్‌పై కేసు నమోదు చేసిన నేపథ్యంలో గురువారం రాత్రి తెలంగాణ భవన్‌లో మాజీ ఎంఎల్ఎ పట్నం నరేందర్‌రెడ్డి, పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ నగరంలో ఈ- కార్ రేసు జరపాలని ఎన్నో ప్రయత్నాలు జరిగాయని, 2001 లోనే చంద్రబాబు ఫార్ములా-1 రేస్ పెట్టాలని ప్రయత్నించారని అన్నారు. దురదృష్టవశాత్తూ చంద్రబాబు ప్రయత్నాలు ఫలించలేదని పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తులు, ప్రభుత్వం కలిపి ఈ రేస్ కోసం పెట్టిన ఖర్చు రూ.150 కోట్లు అయితే%ొ% దాదాపు రూ.700 కోట్ల ఆదాయం వచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులకు రూ. 55 కోట్లు చెల్లించింది వాస్త వం అని కెటిఆర్ స్పష్టం చేశారు. లైసెన్స్ ఫీజు రూ. 74 లక్షలు వాపస్ పంపుతూ ఎఫ్ఎంఎస్ఏ వాళ్లు లేఖ రాశారని అన్నారు. ఇందులో అవినీతి జరిగిందెక్కడో చెప్పాల ని డిమాండ్ చేశారు. 25 అక్టోబర్ 2022న నాలుగు సీజన్ల కోసం సంతకాలు చేశామని చెప్పారు. ఇది హైదరాబాద్ ఈవెంట్ కాదు.. ఇది ఇండియా ఈవెంట్ అని పేర్కొన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఫార్ములా ఈ వాళ్లతో పాటు గ్రీన్ కో అనే ప్రమోటర్ కంపెనీతో కలిపి భాగస్వాములను చేశామని చెప్పారు. ఫిబ్రవరి 10, 2023లో రేసింగ్ నిర్వహించామని తెలిపారు. ఆ వారం రోజుల పాటు మొబిలిటీ వీక్ అమలు చేశామని, హ్యుందాయ్, అమర్ రాజా కంపెనీ వంటి ఎలక్ట్రిక్ కంపెనీలు పెట్టుబడులతో వచ్చాయని వివరించారు. హైదరాబాద్‌లో జరిగే ఈవెంట్‌కు హెచ్ఎండిఎ రూ. 35 కోట్లు ఖర్చు చేసిందని,గ్రీన్ కో ప్రైవేట్ కంపెనీ ప్రమోటర్ రూ. 110 కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు.ఈ రేస్ వల్ల హైదరాబాద్‌కు 82 మిలియన్ డాలర్ల ఎకనామిక్ బెనిఫిట్ వచ్చిందని నెల్సన్ అనే సంస్థ అధ్యయనం చేసి రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. అయితే ప్రమోటర్‌గా వ్యవహరించిన గ్రీన్ కో కంపెనీ వాళ్లు తమకు లాభం రాలేదని, రేసు నిర్వహణ నుంచి తప్పుకుని, వచ్చే ఏడాది చేయలేమని చెప్పారని గుర్తు చేశారు. 2023లో ఎన్నికలు, ఇతర కార్యక్రమంలో కారణంగా జూన్ నాటికి సెక్రటరి అరవింద్ కుమార్ వచ్చి.. నాలుగేళ్ల అగ్రిమెంట్ ఉందని అడిగారని, ఈవీలకు తెలంగాణ హబ్ కావాలంటే.. ఎలన్ మస్క్ లాంటి వ్యక్తిని పట్టుకొచ్చి ప్రపంచ దృష్టిని ఆకర్షించాలనేది తమ ప్రయత్నం అని పేర్కొన్నారు. 3 ఆగస్టు 2023న ఫార్ములా ఈ నుంచి ఈమెయిల్ వచ్చిందని, హెచ్ఎండీఏ నుంచి 55 కోట్లు కడుదామని చెప్పానని అన్నారు. రేస్ పోనివొద్దని.. ప్రమోటర్‌ను వెతుకుదామని చెప్పానని పేర్కొన్నారు. 2023లో అక్టోబర్ 5,అక్టోబర్ 11 తేదీలలో అరవింద్ కుమార్ రెండు దఫాలుగా డబ్బులు పంపించారని చెప్పారు. అక్టోబర్ 19న హైదరాబాద్‌ను కాలెండర్‌లో చేర్చుతూ ఫార్ములా ఈ రేస్ వారు నిర్ధారించారని, ఆ డబ్బులు కట్టడం వల్ల రేస్ మిగిలిందని వివరించారు. డబ్బులు కట్టకపోతే రేస్ పోయేదని, అభాసు పాలయ్యే వాళ్లం అని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఇలాంటివి జరుగుతుంటాయని, ఇది మొదటిసారి కాదు.. ఇదే చివరిది కాదని వ్యాఖ్యానించారు. ఈ రేస్‌కు ఖర్చు మొత్తం హెచ్ఎండిఎ పెట్టిందని, హైదరాబాద్‌లో జరిగే ఏ కార్యక్రమం అయినా హెచ్ఎండిఎ దగ్గరుండి చూసుకుంటుందని తెలిపారు. ఫార్ములా -ఈ చీఫ్ రేవంత్ రెడ్డిని కూడా కలిశారని అన్నారు. రేస్ నిర్వహణ పట్ల రేవంత్ పాజిటివ్‌గా స్పందించారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టిందని మండిపడ్డారు. అంతేకాదు.. ఆ మీటింగ్‌లో దాన కిషోర్ కూడా ఉన్నారని అన్నారు. వచ్చే మూడేళ్లు కూడా హైదరాబాద్‌లో రేస్ నిర్వహిస్తామని ఫార్ములా -ఈ చీఫ్ ప్రభుత్వానికి చెప్పారని పేర్కొన్నారు.

ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

(మొదటి పేజి తరువాయి)

. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రిడెట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

మార్చి 21 నుంచి టెన్త్ పరీక్షలు

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ తేదీ పరీక్ష సమయం

2025 మార్చి 21 ఫస్ట్ లాంగ్వేజ్ ఉదయం 9.30- నుంచి 12.30
మార్చి 22 సెకండ్ లాంగ్వేజ్ ఉదయం 9.30- నుంచి 12.30
మార్చి 24 ఇంగ్లీష్ ఉదయం 9.30- నుంచి 12.30
మార్చి 26 గణితం ఉదయం 9.30 నుంచి -12.30
మార్చి 28 సైన్స్ పార్ట్ 1(ఫిజిక్స్) ఉదయం 9.30 నుంచి -11.00
మార్చి 29 సైన్స్ పార్ట్ 1(బయాలజీ) ఉదయం 9.30 నుంచి -11.00
ఏప్రిల్ 2 సోషల్ స్టడీస్ ఉదయం 9.30- నుంచి 12.30

బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

(మొదటి పేజి తరువాయి)

అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్లు భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బ్జడెట్ రాష్టాన్నే అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బ్జడెట్‌తో రాష్టాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్టానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూత

హైదరాబాద్,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతోపాటు కుటుంబ విలువలను బలగం సినిమాలో కండ్లకు కట్టినట్టు చూపించిన ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలానికి చెందిన మొగిలయ్య (67).. బలగం సినిమాతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ సినిమా క్లైమాక్స్‌లో మొగిలయ్య పాడిన పాట ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నది. కొన్ని రోజులుగా ఆయన కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మొగిలయ్య చికిత్స కోసం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ప్రముఖ నటుడు చిరంజీవి, బలగం దర్శకుడు వేణు ఆర్థికసాయం చేశారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు ఆయనను వరంగల్‌లోని సంరక్ష హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విశమించడంతో చివరిశ్వాస విడిచారు.

కేంద్ర మంత్రి వర్గం నుంచి అమిత్ షాని వెంటనే సస్పెండ్ చేయాలి

- అంబేద్కర్ ని అవమానించిన బీజేపీ పార్టీ వెంటనే దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి

హనుమకొండ బ్యూరో/ డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): కేంద్ర మంత్రి వర్గం నుంచి అమిత్ షాని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ ఆధ్యర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ చైర్మన్ షమిమక్తర్ కి అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు, చర్యలు తీసుకోవాలి వినతి పత్రం అందించారు. హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు పులమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా సుబేదారి పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్రగా వెళ్లి అమిత్ షా పై చట్టపైరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారు చెబుతున్నారు. భారత దేశ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా ని వెంటనే కేంద్ర మంత్రి మండలి నుంచి సస్పెండ్ చేస్తూ, బిజెపి పార్టీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరుతూ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలి

- హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తికి వినతి సమర్పించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు

వరంగల్/డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): ఎస్సీ వర్గీకరణ అంశంపై విచారణ చేపట్టేందుకు వరంగల్ జిల్లాకు వచ్చిన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కి హనుమకొండ కలెక్టరేట్ లో గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ నాయకులు బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ చేయకముందే ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చెయ్యొద్దని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగాలు భర్తీ నిలిపివేయాలని, ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ విశ్రాంత న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. వినతి సమర్పించిన వారిలో కందికట్ల విజయ్ మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, మాసాని గోపాల్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, గోలి సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, జిల్లా ధర్మయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు, ఇనుముల పూర్ణయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, ఐత రాజు మాదిగ ఎంఎస్పి జిల్లా కార్యదర్శి, ముత్యాల మల్లేశం మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు వర్ధన్నపేట, ఎర్ర సంతోష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, వర్ధన్నపేటబిర్రు బిక్షపతి మాదిగ ఎంఎస్పి మండల అధికార పరిధి వర్ధన్నపేట, బిర్రు ప్రభాకర్ మాదిగ ప్రధాన కార్యదర్శి వర్ధన్నపేట, ఐత జంపి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాయపర్తి, బిర్రు రమేష్ మాదిగ మండల అధ్యక్షులు ఎమ్మెస్ ఎఫ్ వర్ధన్నపేట, గారే నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాయపర్తి,తీరని రాజు మాదిగ మండల నాయకులు రాయపర్తి, ఐత చందు మాదిగ, సింగారపు అశోక్ మాదిగ, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ జస్టిస్ షమీమ్ అక్తర్ కి వినతి సమర్పించిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం కమిటీ సభ్యులు

వర్ధన్నపేట/డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణ అంశం న్యాయమైనదిగా తీర్పు ఇచ్చిన సంగతి ప్రజలందరికీ తెలిసిందే. గురువారం హనుమకొండ కలెక్టరేట్ లో హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కి తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించినట్లు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ అనే అంశం ఒక్క మాదిగలకు మాత్రమే కాకుండా, మిగతా 58 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జోగుల కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కంజర్ల. భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూరి. మురళి ఉపాధ్యక్షులు సదరం రామారావు ప్రధాన కార్యదర్శి నాగరాజు సంయుక్త కార్యదర్శి కన్నాల రవి, కోశాధికారి గాదె నవీన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, మధు, బాబు, కార్యదర్శులు వడ్డేపల్లి .రాజు, బొక్క.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కమిషన్ కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం

వర్ధన్నపేట, డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త):తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని గురువారం ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రిటైర్డ్ జస్టిస్ షమీమ్ అక్తర్ కి తెలంగాణ అంబేద్కర్ సంఘం సభ్యులు వినతి పత్రం అందజ్జేసినట్లు తెలిపారు. వినతి సమర్పించిన వారిలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, హన్మకొండ జిల్లా కన్వీనర్ నమిల్ల రవీందర్, జిల్లా కో కన్వీనర్ భాస్కర్, వరంగల్ జిల్లా నాయకులు జిల్లా కనకయ్య, చినపాక శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్/డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): రానున్న 18నెలల్లో స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని

మాట్లాడుతూ 30 ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు తనను స్వంత బిడ్డలా అక్కున చేర్చుకొని ఆశీర్వదిస్తున్నారని గుర్తు చేశారు. వారి ఋణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు.15 ఏళ్ల తర్వాత తనపై నమ్మకంతో మళ్ళీ ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. నమ్మిన నియోజకవర్గంలోని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. సింగపురం ఇందిరా తన మధ్య ఎలాంటి అభిప్రాయబేధాలు, విబేధాలు లేవని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఆయన చేయని పదవులు లేవు, ఇంకా తనకు ఏ పదవులు అవసరం లేదు, ఎవరితో పోటీ లేదని తేల్చి చెప్పారు. విభేదాలు సృష్టించి, పని చేయాల్సిన అవసరం తనకు లేదని, నియోజకవర్గ ప్రజలకు పని చేయడమే తన కర్తవ్యమని స్పష్టం చేశారు. కొత్త, పాత అనే తేడాలు లేకుండా అందరం కలిసి ఒక కుటుంబంలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యమని అన్నారు. ఈ సంక్రాతిలోగ స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని ముఖ్యమంత్రితో మున్సిపాలిటీగా ప్రకటన చేయిస్తానని, దానితో పాటే మున్సిపాలిటీ అభివృద్ధికి 25కోట్ల నిధులు కూడా సీఎంతో మంజూరు చేపించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. అదే విధంగా మున్సిపాలిటీ కేంద్రంలో 500మంది కూర్చునే విధంగా మున్సిపాలిటీ టౌన్ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి, 100పడకల అస్పత్రి భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో 100పడకల అస్పత్రి నిర్మాణానికి 4ఎకరాల ఆర్టీసీ స్థలాన్ని కేటాయించారాని దీనికి సీఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 30కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయబోతున్నట్లు, నియోజకవర్గ కేంద్రంలో ఇప్పటి వరకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లేదని, ప్లై ఓవర్ పక్కన ఉన్న రెండు ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేసుకోబోతునట్లు వెల్లడించారు. నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు, యువతకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక వసతులతో లైబ్రరీ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోనే అత్యధికంగా స్టేషన్ ఘనపూర్ గ్రామానికి 250ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు చూడాలని కోరారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 750కోట్ల నిధులు తెచ్చుకున్నామని, రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాలేదని స్పష్టం చేశారు. రానున్న 18నెలల్లో అంటే 2026 మే వరకు స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేస్తానని నియోజకవర్గ ప్రజలకు మాట ఇచ్చారు. కడియం శ్రీహరి మాట తప్పే వారు కాదని, మాట ఇచ్చానంటే ఖచ్చితంగా మాట నిలబెట్టుకుంటాని హామీ ఇచ్చారు. తాను అయ్యే పనిని అవుతుంది అని, కానీ పనిని కాదు అని ఖచ్చితంగా మాట్లాడుతానని అది తన స్వభావమని తెలిపారు. అలా చెప్పడం అందరికీ నచ్చదని అన్నారు. తన పరిధిలో ఉండి, న్యాయబద్ధమైన పని అయితే తప్పకుండా చేస్తానని తెలిపారు. తన వద్దకు రావడానికి ఎవరూ సంకొంచించాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో మహిళా సంఘాలకు పెద్ద పీట వేసానని, ప్రతీ మహిళను బిడ్డలా, తల్లిలా మాత్రమే భావించానని అన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి జరిగిందని చెప్పుకునే విధంగానే పని చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రస్తుత, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భూభారతి భూమిపై హక్కుల రికార్డ్ చట్టం ప్రజలకు మేలు చేస్తుంది

- రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లయ్య



హనుమకొండ బ్యూరో/డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టి, ఆమోదించిన తెలంగాణ భూభారతి భూమిపై హక్కుల రికార్డ్ చట్టం ప్రజలకు మేలు చేస్తుందని గురువారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్ - గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల ప్రకారం 2024 కొత్త ఆర్.ఒ.ఆర్. చట్టం రైతులకు చుట్టం అనే నినాధంతో 1. భూధార్ 2. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు 3. చట్టబద్ధ హక్కుల నమోదు 4. భూ సమస్యలకు శాశ్వత పరిస్కారం 5. సాదా బైనామాల క్రమ బద్ధీకరణ 6. పకడ్బందీగా మ్యూటేషన్ 7. భూ రికార్డుల సవరణ 8. భూ హక్కుల కల్పన తెలంగాణ రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. తద్వారా భూ సమస్యలు తీరుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. వ్యవసాయ భూములే కాకుండా గ్రామ కంఠం, ఆబాది భూములకు కూడా చట్ట బద్దత కల్పించి, రుణాలు పొందే విధంగా తీసుకు వచ్చిన చట్టాన్ని తెలంగాణ ప్రజానీకం స్వాగతిస్తున్నారని తెలిపారు. ఈ కార్యచరణ ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక ఉద్యోగిని నియమించడం వల్ల మళ్ళీ వెలుగులోకి రాబోయే ఉద్యోగుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు. రెవిన్యూ శాఖ బలోపేతమై ప్రజలకు, రైతులకు సేవలందించే అవకాశం ఉంటుందన్నారు. దీనివల్ల తెలంగాణలో భూ వివాదాలు చోటు చేసుకోకుండా, ఒకవేళ ఏమైనా తగాదాలు ఉంటే పరిస్కరించుకునేందుకు ట్రిబ్యూనళ్ళు ఏర్పాటు చేయడం ద్వారా సామాన్య రైతులకు మేలు జరుగుతుందన్నారు. విధ్యార్థులకు కుల, నివాస, ఆదాయ ధృవీకరణలు అందించే విధంగా చిన్న, చిన్న పనులకు తహాశీల్దారు కార్యాలయాల చుట్టూ తిరుగే అవకాశం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు, రైతులకు సౌకర్యంగా ఉండే విధమైన కార్యచరణ రూపొందించిన కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి తమ యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ ను అవమానిస్తే ఊరుకునేది లేదు

- అమిత్ షా ను మంత్రి వర్గం నుండి బర్తరప్ చేయాలి

- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరం వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ

హైదరాబాద్/డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా ను ప్రధాని మోడీ మంత్రి వర్గం నుండి బర్తరప్ చేయాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థపాక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడారు. అమిత్ షా తన అగ్రకుల ఆధిపత్యాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రదర్శిస్తూ, అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశంలో ఉన్న దళిత, బహుజన సమాజాన్ని అవమానించడమే అన్నారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి, మంత్రి పదవిని స్వీకరించి అంబేద్కర్ ను విమర్శించడం అయన అవివేకానికి నిదర్శనం అన్నారు. అగ్రకుల, మనువాద భావజాలం ను పెంచి పోషించేలా, అంబేద్కర్ ను టార్గెట్ చేసి మాట్లడడం అంటే ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేసినట్లు భవిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం అని చెపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ మంత్రి వర్గం నుండి అమిత్ షా ను బర్తరఫ్ చేసి తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు పెరగడంతో పాటు రాజ్యాంగంపై కూడా విమర్శలు పెరిగాయని అన్నారు. రాజ్యాగం పరిరక్షణకు దళితులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ని, రాజ్యాంగాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి, అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన పదాలకు నమస్కరించాలని డిమాండ్ చేశారు. అయన వెంట రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ తదితరులు ఉన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు తెలిపిన ఉపాధ్యాయులు

ZILLA PARISHAD SECONDARY SCHOOL
E/M & T/M
(V)&(M) RAYAPARTHY, (DIST) WARANGAL, TELANGANA (STATE)(PIN)506314
SAMAGRA SHIKSHA ABHIYAN
EDUCATION FOR ALL

రాయపర్తి/డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):
గత 14 రోజులుగా ఉద్యోగ భద్రత కొరకు సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలలో భాగంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చాలిచాలని వేతనాలతో ఉద్యోగం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత,రజనీకాంత్ రెడ్డి, బండ రామ్ రెడ్డి, కలకోట్ల ప్రభాకర్, సుధాకర్ సాంబయ్య శ్రీనివాస్,వసంత, వెంకన్న,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

బోథ్ /డిసెంబర్19 (జర్నలిస్ట్ వార్త):
కేంద్ర హెూం శాఖ మంత్రి నిన్న పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసినందుకుగాను గురువారం సోనాల మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడమంటే భారత రాజ్యాంగాన్ని, భారతదేశ ప్రజలను అగౌరా పరచడమేనని, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర కేబినెట్ నుండి అమిత్ షాను తొలగించాలని, ఆ వ్యక్తి పైన కేసు నమోదు చేసి జైలుకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భగత్ ప్రవీణ్ , మాజీ అధ్యక్షులు బత్తుల రమేష్, మద్దెల మహేష్ , భీమ్రావు పాటిల్ , సోన్న హరీష్, నాయకులు అమృత్ రావు పాటిల్, పంచాక్షరి, ప్రభాకర్, సోమన్న, నరేష్, శేఖర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పల ఇరుముడి మహోత్సవం

నల్లగొండ/ డిసెంబర్ 19 (జర్నలిస్ట్ వార్త):
మిర్యాలగూడ డివిజన్ చిల్లాపురం స్వాములు సంధ్యా సమయంలో చన్నీటి స్ధానాలు ఒక పూట భోజనం కటిక నేలపై నిద్రిస్తూ 41 రోజులపాటు కఠినమైన దీక్షను ఆచరించి అయ్యప్ప కొండకు వెళ్లడానికి సిద్ధమయ్యే ఇరుముడి మహోత్సవాన్ని గురువారం చిల్లాపురం రామాలయంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మాలధారణ స్వాములు గురు స్వాములు నాగరాజు, చంద్రయ్య, ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అయ్యప్ప ఇరుముడి కట్టుకొని శబరిగిరీషిని సన్నిధికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మలికంటి అంజయ్య, కుమ్మరి సంగం జిల్లా అధ్యక్షుడు సలి కంటి రాములు, వెంకటేశ్వర్లు మలికంటి సుధాకర్, సైదా చారి, గంగరాజు, స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి గాయాల ఘటనలో ప్రిన్సిపాల్ సస్పెన్షన్

యాదాద్రి భువనగిరి,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): రాగిజావ పడి విద్యార్థికి తీవ్ర గాయాలయిన ఘటనలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్‌ను యాదాద్రి, భువనగిరి జిల్లా కలెక్టర్ గురువారం సస్పెన్షన్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు అతడిపై చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని సంస్థనారాయణపూర్ సర్వేల్ గురుకుల పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న నల్లగొండ జిల్లా గట్టుప్పల్ గ్రామానికి చెందిన శివరాత్రి సామెల్ బుధవారం రోజు ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు తొటి విద్యార్థులకు సర్వ్ చేస్తుండగా రాగి జావ జారీపడి కాళ్ల మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో విద్యార్థి మదన్, వంట మనిషి బోయ ఇందిరకు గాయాలయ్యాయి. సర్వేల్ గురుకులంలో 650 మంది చదువుతుండగా కేవలం ఆరుగురు వంట మనుషులు మాత్రమే ఉన్నారు. ఇంతమందికి సర్వ్ చేయడం ఇబ్బందిగా మారడంతో ప్రిన్సిపాల్ ప్రతి రోజూ విద్యార్థులతోనే పనిచేయిస్తున్నారు. విద్యార్థికి గాయాలైన విషయం తెలియడం తో మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనతో పాఠశాలకు చేరుకున్నారు. మెనూలో లేని రాగి జావను వడ్డించడం చూస్తే గురుకుల పాఠశాలలో రోజూ మెనూ పాటించడం లేదని తెలుస్తున్నది. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, చదువులు కూడా సరిగ్గా చెప్ప డం లేదని, రోజూ ఎనిమిదో తరగతి విద్యార్థులతో డైనింగ్ హాల్‌లో పనులు చేయిస్తున్నారని పలువురు విద్యార్థులు ఆరోపించారు.

కేంద్ర హెూంమంత్రి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

బోథ్ /డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త):
చట్టసభలసాక్షిగా పదేపదే అంబేద్కర్ పేరును తలుస్తూ కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ద్వారానే కేంద్ర హెూం మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, అటువంటి భారత రాజ్యాంగ నిర్మాతను తలిస్తే ఏమొస్తుంది అంటూ వారిని అవమానపరిచారని, చట్టసభలకు ఎన్నికయ్యేటప్పుడు అదే రాజ్యాంగ మీద ప్రమాణం చేసి చట్టసభలో స్వర్గ నరకాలకు సంబంధించిన హేతుబద్ధత లేదని హేతుబద్ధతలేని విషయాలను పదేపదే దేశ ప్రజల మెదల్ల చోప్పించే విధంగా వ్యాఖ్యలు చేశారని వాటిని వెనక్కు తీసుకొని భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి, ఈ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కల్లూరు చర్చి లో సెమీ క్రిస్మస్ వేడుకలు

క్రీస్తు చూపిన మార్గం లో నడుచుకోవాలి

-పాస్టర్ మేకల ప్రసాద్

తల్లాడ/డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):తల్లాడమండలం కల్లూరు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించినారు . అంతకు ముందుగా ప్రత్యేక పవిత్ర ప్రార్థన నిర్వహించినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మేకల ప్రసాద్,కె.వి ఇజ్రాయిల్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వ మానవాళికి ప్రేమ శాంతి సమాధానము ఇవ్వడం కోసం యేసుక్రీస్తు ప్రభువు ఈ లోకానికి మానవ స్వరూపంలో జన్మించాడన్నారు. ప్రతి మానవుడు క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం లాగే సంఘస్తులకు నిత్యవసర సరుకులు పంపిని చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు యెహెూను సాల్మన్ రాజ్ ప్రసాద్,క్రైస్తవ సంఘ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

- రోగులకు వైద్యులు అందుబాటులో ఉంటూ సేవలు అదించాలి

TOILETS
AREA HOSPITAL
WARDHANNAPET
మానవసేవే మాధవసేవ

వర్ధన్నపేట/డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని గురువారం కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశానుసారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్ లను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో వచ్చే బాధితులకు వైద్యులు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలోని వైద్య సేవల పట్ల రోగులను, వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే నాగరాజు ఎన్ని నిధులు తేవడానికైనా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అందుకు అనుగుణంగా వైద్యులు ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూల్ల రవి, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, సూరారపు నిరంజన్, మహిళా నాయకురాలు పాక సుజాత, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రులే ప్రశ్నలు అడిగి ప్రశ్నోత్తరాల అర్థాన్ని మార్చుతున్నారు

కొత్త సంస్కృతిని తీసుకరావొద్దు : హరీశ్‌రావు

హైదరాబాద్,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): కేబినెట్ నిర్ణయం అంటే సమిష్టి నిర్ణయమని, క్వశ్చన్ అవర్‌లో ఒక మంత్రి మరొక మంత్రిని ప్రశ్న అడగడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. మంత్రులే ప్రశ్నలు అడిగితే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందన్నారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని నీటి సమస్యలను గురించి సంబంధిత మంత్రిని ప్రశ్నించారు. దీనిపట్ల హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రశ్నోత్తరాల్లో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడటం ఏంటని, ఒక మంత్రి మరో మంత్రిని ప్రశ్నించడం ఏంటన్నారు. కొత్త సంస్కృతిని సభలో తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారని, వారి హయాంలోనే మూసీ మురికి కూపంగా మారిందన్నారు. అప్పుడు వారు సరిగ్గా చేసిఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. అయితే ఏ హెూదాలో అడుగుతున్నారని హరీశ్‌రావును మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఆయనకు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించారు. అనంతరం హరీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అతిఎక్కువ పాలించింది కాంగ్రెస్ పార్టీ. నేడు మూసీ వల్ల నల్లగొండ జిల్లా ప్రజలు బాధపడుతున్నారంటే దానికి ప్రధాన ముద్దాయి కాంగ్రెస్ పార్టీయే నన్నారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను నల్లగొండ జిల్లా, సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించేదే బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందే, తాము ఏం చేశామో చర్చ పెట్టాలన్నారు. ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నకు సూటిగా జవాబు వచ్చినట్లయితే పది ప్రశ్నలకు ఆన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు మూడు నాలుగు ప్రశ్నలకే సభాసమయం సరిపోతుందని, ఒక్కో ప్రశ్నకు సూటిగా సమాధానం వచ్చేలా చూడాలన్నారు. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే తాము కల్పించుకోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వాటికి మరోసారి అవకాశం ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు.

నూతన సిఐ ని కలిసిన బోథ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు

Respond Fast
To The Last Constable
towards victims

బోథ్/ డిసెంబర్19(జర్నలిస్ట్ వార్త): బోథ్ మండలంలో నూతన సిఐ గా బాధ్యతలు చేప్పట్టిన సందర్భంగా గురువారం బోథ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిఐ వెంకటేశ్వరరావు ని శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బూర్గుల మల్లేష్,నియోజకవర్గ సేవాదల్ అధ్యక్షుడు సల్ల రవి తదితరులు ఉన్నారు .

బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు పరామర్శ

రాయపర్తి/డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కోలను పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,పులిశెర్ల కొమ్మురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం బాధ్యత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల పార్టీ నాయకులు ఉల్లెంగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ రాఘవులకు నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

తల్లాడ /డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలం లోని గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పుచ్చకాయల రాఘవులు ఇటీవల మరణించారు. ఆయన దశదినకర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, యల్లంకి వెంకటేశ్వరరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో గ్రామస్తులు గుమ్మా వలరాజు, బొంతు వేణు, అలవాల దావీదు, తాళ్ల ఆగస్టీన్ తదితరులు ఉన్నారు.

అన్నప్రాసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

తల్లాడ/డిసెంబర్ 19(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో లకావత్ వంశీ కల్పన దంపతుల కుమారుడు శ్రీరామ్ అన్నప్రాసన కార్యక్రమానికి గురువారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై, చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో తూము నరసింహారావు, కటికి కిరణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ కుమార్, భూక్య అంజయ్య, బుచ్చిబాబు, జమాల్ తదితరులు ఉన్నారు

.రైతు సమస్యలపై వాయిదా తీర్మానం

హైదరాబాద్,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త):
అసెంబ్లీ సమావేశాలు ఐదో రోజుకు చేరుకున్నాయి. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ మొదటి రోజు నుంచి పోరాడుతున్నది. ఇందులో భాగంగా రైతు సమస్యలపై వాయిదా తీర్మానం ఇచ్చింది. పెట్టుబడి సాయంతోపాటు రూ.2 లక్షల వరకు ప్రతి రైతుకు రుణ మాఫీ చేయడంతోపాటు.. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేసింది.రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు అందరు రైతులకు రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.

ఎస్సీ వర్గీకరణ పై హనుమకొండ కలెక్టరేట్లో

ఏకసభ్య కమీషన్ బహిరంగ విచారణ

- కమిషన్ ముందు హాజరైన ఎస్సీ కులాల వారు
- వారివారి అభిప్రాయాల మేరకు దరఖాస్తులు
- 135 దరఖాస్తులు అందజేసిన ఎస్సీ ఉప కులాలు
- వర్గీకరణ ద్వారా కొన్ని కులాలకు మాత్రమే లాభం
- మరికొన్ని కులాలకు నష్టం జరుగుతుంది
- ఏబీసీగా మాత్రమే వర్గీకరించాలని అభిప్రాయాలు
- వచ్చిన దరఖాస్తులను స్వీకరించిన విచారణ కమిషన్
- నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందజేస్తామని కమిషన్ వెల్లడి

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమీషన్
ఆధ్వర్యంలో
"బహిరంగ విచారణ
జస్టిస్
స్వాగతం

వరంగల్ బ్యూరో/ డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై ఐడిఓసి హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బహిరంగ విచారణ విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిస్గంగా నియమించిన రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను వరంగల్ జిల్లా కలెక్టర్, హనుమకొండ ఇంచార్జీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మొక్కలతో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.ఐడిఓసి హనుమకొండలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ బహిరంగ విచారణలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల ఏక సభ్య విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ పాల్గొని బహిరంగ విచారణ చేపట్టారు. వారితో పాటు ఏకసభ్య కమిషన్ అదనపు సెక్రటరీ సి శ్రీధర్, హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖల అధికారులు పి.భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు. ఈ బహిరంగ విచారణలో మాలలు, మాదిగలు, బుడగజంగాలు, బైండ్ల, పంబాల, మెహతార్, నేతకాని, చిందు, మోచి తదితర కులాలకు సంబంధించిన సభ్యులు కమిషన్ ముందు హాజరై స్వయంగా వారి అభిప్రాయాలను విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించడమైనది. ఎస్సీ ఉపకులాలకు సంబంధించిన దరఖాస్తులు మొత్తం 135 దరఖాస్తులు స్వీకరించడమైనది. ఎస్సీ వర్గీకరణ అనేది కొన్ని కులాలకు నష్టం వాటిల్లుతుందని, మరికొన్ని కులాలకు లాభం చేకూరుతుందనే వాదన వినిపించడమైనది.

ఏబీసీ వర్గీకరణ త్వరగా చేపట్టాలని మాదిగ సామాజిక వర్గానికి సభ్యులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఏబిసి మాత్రమే చేపట్టాలని మాలలు, మాదిగలు, మిగతా ఉప కులాలను మూడు వర్గాలుగా చేసి ఏబిసి గా మాత్రమే చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ దరఖాస్తులు సమర్పించారు.

అన్నదమ్ముల్లా కలిసి ఉంటే ఎస్సీ ఉపకులాలను వర్గీకరణ పేరుతో విడగొట్టి రాజకీయం చేస్తున్నారని మేము కలిసి ఉండటానికి ఇష్టపడుతున్నామని, తెలంగాణ రాకముందు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించడమైనదని, ప్రస్తుతము తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు ఉండాలని పార్లమెంట్ లో బిల్లు ఆమోదింప చేసి, చట్ట భద్రత కల్పించాలని మాలలు మాల ఉప కులాల వారు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మాలలు కులవృత్తి అనేది లేకుండా కేవలం ఉద్యోగ ఉపాధి, సంక్షేమ పథకాల అభివృద్ధియే వాళ్ల జీవనోపాధిగా కొనసాగుతున్నందున ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా మరికొంతమంది అభిప్రాయాన్ని విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్ డాక్టర్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను స్వీకరించి వారి అభిప్రాయాలను కమిషన్ స్వయంగా పరిశీలించి, పర్యవేక్షించి ప్రభుత్వానికి నివేదికలు అందజేయనున్నట్లు తెలిపారు.

వరంగల్ జిల్లా కలెక్టర్, హనుమకొండ జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

ఎస్సీ వర్గీకరణ లో వచ్చిన భేదాభిప్రాయాను స్వయంగా పరిశీలించి, పర్యవేక్షించుటకు రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ ను నియమించి, షెడ్యూల్ కులాలకు సంబంధించిన అన్ని కులాల వారికి న్యాయం జరిగేందుకు కమిషన్ ను నియమించడమైనదని వరంగల్ జిల్లా కలెక్టర్, హనుమకొండ జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. కమిషన్ చేపట్టిన బహిరంగ విచారణలో భాగంగా సేకరించిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తారని, ఈ యొక్క బహిరంగ విచారణను ప్రశాతంగా జరిగేందుకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం హసన్పర్తి మండలం సుబ్బయ్యపల్లి ఎస్సీ కాలనీ అధికారులతో పాటు సందర్శించి, వారి జీవన విధాన పరిస్థితులను వారి ద్వారా స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ కేటగిరీలో ఉన్న వివిధ కులాలకు సంబంధించిన ప్రజలు తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్లంల భూసేకరణకు రూ.37 కోట్లు

క్రమపద్ధతిలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త): బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు భూసేకరణకు రూ.37 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వారంలో మరో రూ.22 కోట్లు విడుదల చేస్తామన్నారు. శాసనసభలో మాట్లాడుతూ..అన్ని ప్రాజెక్టులను పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నట్లు ఉత్తమ్ చెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్ కాల్వకు రూ.120 కోట్లు మంజూరు చేశామని.. త్వరలో టెండర్లు పిలుస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు భారాస సభ్యులు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. సభ ఆమోదం పొందని భూ భారతి బిల్లును చట్టంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించేలా వ్యహరించారంటూ నోటీసులు ఇచ్చారు. శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని సభాపతిని కోరారు. ఈ క్రమంలో శాసనసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. తొలుత మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నీటి సమస్యపై చెప్పారు. ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ మురుగునీటితో ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 70శాతం పూర్తిచేసిన ప్రాజెక్టును భారాస ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. పదేళ్లలో రూ.7లక్షల కోట్ల అప్పు చేసినా దీన్ని పూర్తిచేయలేదన్నారు. తమ ప్రభుత్వం గంధమల్ల రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 40లక్షల మంది జీవితాలను కాపాడాలని జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్‌ను కోమటిరెడ్డి కోరారు. సీఎం, మంత్రులు అందరూ తమ జిల్లాకు అండగా నిలబడాలన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ సభలో ఒక మంత్రి లేచి మరో మంత్రిని ప్రశ్నించే పరిస్థితి ఉండకూడదన్నారు. ఇలా ప్రశ్నలు అడిగేందుకు అవకాశమిస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని.. లేని సంస్కృతిని తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు.

వైద్య రంగంలో అద్భుతం..

క్యాన్సర్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన రష్యా

ఫ్రీగా పంపిణీ చేయాలని నిర్ణయం!
జనవరిలో రష్యన్ మార్కెట్‌లో అందుబాటులోకి

CANCER
VACCINE

డిసెంబర్ 19,(జర్నలిస్ట్ వార్త):

క్యాన్సర్ కేసులు ఇప్పుడు ప్రతిచోటా నమోదవుతున్నాయి. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందిస్తేనే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. అయితే ఇప్పుడు రష్యా క్యాన్సర్ కోసం ప్రత్యేక వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. ఎంఆర్ఎంఏ ఆధారితంగా రూపొందించిన వ్యాక్సిన్ క్యాన్సర్‌తో పోరాడుతుందని రష్యా చెబుతోంది. విశేషమేమిటంటే ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా ఇస్తామని రష్యా ప్రకటించింది. రష్యా అభివృద్ధి చేసిన ఎంఆర్ఎంఏ ఆధారిత క్యాన్సర్ వ్యాక్సిన్ 2025 ప్రారంభంలో విడుదల కానుంది. క్యాన్సర్ వ్యాక్సిన్ విడుదలైన వెంటనే రష్యన్ మార్కెట్‌లో అందుబాటులో ఉంటుంది. రష్యాలోని రేడియల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంలో ఒక ముఖ్యమైన ప్రకటనను విడుదల చేసింది. వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో క్యాన్సర్ కణితుల పెరుగుదలను నియంత్రించిందని తెలిపింది. ఈ వ్యాక్సిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులలో కణితులను నియంత్రించడంలో, వాటిని క్యాన్సర్ రహితంగా మార్చడంలో సహాయపడిందని గామాలియా నేషనల్ రీసెర్చ్ సెంటర్‌లోని ఎపిడెమియాలజీ, మైక్రోబయాలజీ డైరెక్టర్ అలెగ్జాండర్ గింట్జ్‌బర్గ్ తెలిపారు. అనేక పరిశోధన సంస్థలు సమష్టి కృషితో క్యాన్సర్ వ్యాక్సిన్‌ను రూపొందించినట్టుగా శాస్త్రవేత్తలు ప్రకటించారు. క్లినికల్ ట్రయల్స్‌లో కణతి పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు మెటాస్టాసిస్ అంటే వ్యాధికారక ఏజెంట్‌ను నిరోధించిందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ రోగికి క్యాన్సర్‌తో పోరాడే యాంటీబాడీని, రోగనిరోధక శక్తిని అందిస్తుంది. ఇది క్యాన్సర్ కణాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలతో పోరాడే ప్రతిరోధకాలను ఉత్పత్తి చేయడం ద్వారా, ఇది కణితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. గర్భాశయ క్యాన్సర్‌తో సహా అనేక ప్రాణాంతక, ప్రమాదకరమైన కణితి కణాలకు వ్యతిరేకంగా కూడా ఈ టీకా ప్రభావవంతంగా ఉంటుందని రష్యా అంటోంది. వైద్యరంగంలో క్యాన్సర్ వ్యాక్సిన్ అనేది ఒక ప్రధాన మైలురాయి కానుంది. అనేక దేశాలు క్యాన్సర్‌తో పోరాడటానికి టీకాలు, మందులను అభివృద్ధి చేస్తున్నాయి. అయితే అవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. రష్యా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసినట్లు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. రష్యా ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందుబాటులో ఉంటుంది.ఈ ఏడాది ప్రారంభంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రకటన చేశారు. క్యాన్సర్‌తో పోరాడే వ్యాక్సిన్‌ను రష్యా అభివృద్ధి చేసిందని చెప్పారు. ఈ వ్యాక్సిన్ ప్రయోగాత్మక దశలో మంచి ఫలితాలను చూపిందన్నారు. ఈ వ్యాక్సిన్‌ని అభివృద్ధి చేయడంలో దాదాపు విజయం సాధించామని తెలిపారు. ఇప్పుడు తాజాగా క్యాన్సర్ వ్యాక్సిన్ గురించి రష్యా ప్రకటన చేసింది.